కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 21, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## కేంద్రంలో.. రాష్ట్రంలో కాంగ్రెస్‌దే
# అధికారం

- పార్టీని అధికారంలో తేవడమే మనందరి లక్ష్యం
- అందుకోసం నాలుగు మెట్లు దిగి పనిచేయడానికి నేను సిద్ధం
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వర్గాలు లేవు
- ఉన్నదంతా ఒకటే వర్గం.. అదే కాంగ్రెస్ వర్గం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ శ్రీనివాస రెడ్డి
- తొలిసారిగా డీసీసీ కార్యాలయంలో అడుగుపెట్టిన పొంగులేటి
- ఘన స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ శ్రేణులు
- నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీతో స్వాగతం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేంద్రంలో.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తేవడమే మనందరి లక్ష్యమని... అందుకోసం నాలుగు మెట్లు దిగి అయినా తాను పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో పొంగులేటి గురువారం అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సహా ఇతర కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ మిగతా 2లో..



## పంచాయతీ కార్మికుల న్యాయమైన
# డిమాండ్స్ పరిష్కరించాలి

- ఎంపీడీఓ ఆఫీస్ ముట్టడి ఉద్రిక్తత
- డిపిఓ నిర్వహిస్తున్న సమావేశాన్ని వాయిదా వేయాలని లోపలికి చొచ్చుకొని వెళ్లిన అఖిలపక్ష పార్టీలు కార్మికులు
- పోలీసులకు, కార్మికుల, అఖిలపక్ష పార్టీల నాయకుల మధ్య తోపులాట
- కార్మికుల ఆందోళనలతో సమావేశం వాయిదా వేసుకుని వెళ్లిపోయిన డిపిఓ
- పోటీ కార్మికులను పెట్టి అసలు కార్మికులను ఇబ్బంది పెడితే ఊరుకోం
- సీపీఐ,సీపీఎం, సీపీఐ(ఎం ఎల్) ప్రజా పంథా, కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

2వ పేజీలో..

## భారీ వర్షాల దృష్ట్యా
# అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో మూడు రోజులు అతి భారీ వర్షాలు
- జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు
- కలెక్టర్ వీపీ.గౌతమ్

ఖమ్మం, జులై 20-కెరటం న్యూస్:

జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆయన మిగతా 2లో..

## సురక్షిత ప్రాంతాలకు
# తరలాలి

- అధికారులు సర్వం సిద్ధం
- లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- గజఈతగాళ్ళు, మర బోట్లు సిద్ధం
- కంట్రోల్ రూమ్‌ను ఆశ్రయించండి
- ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు



3లో



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాట్‌ల వినియోగంపై
## విస్తృత ప్రచారం
# కల్పించాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

3లో

# కేంద్రంలో.. రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం



(మొదటిపేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని, ఉన్నదంతా ఒకటే వర్గం కాంగ్రెస్ వర్గం అన్నారు. చెప్పిన మాటలు చెప్పకుండా ప్రజలకు మాయ మాటలను చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే మనందరి లక్ష్యమన్నారు. ఇందుకోసం జిల్లాలోని సీనియర్ నాయకులతో పాటు ప్రతి కాంగ్రెస్ నాయకుడిని, కార్యకర్తను, అభిమానిని కలుపుకుని పోతానన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్, నగర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయలు వీరభద్రం, మాలోత్ రాందాస్ నాయక్, శీలం ప్రతాప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, బానోత్ బాలాజి నాయక్,జిల్లా జేబీయం చైర్మన్ సైదేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, నాయకులు తాళ్లూరి హనుమంతరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీతో స్వాగతం...

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాలో





అడుగుపెట్టిన పొంగులేటికి ఘనస్వాగతం లభించింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీ నిర్వహించారు. జై శీనన్న జై కాంగ్రెస్ నినాదాలతో రహదారి మొత్తం హెరెత్తిపోయింది. ఈ సందర్భంగా మార్గం మధ్యలోని అంబేడ్కర్, రాజీవ్ గాంధీ, వైఎస్సాఆర్ విగ్రహాలకు పొంగులేటి పూలమాల వేసి నివాళ్లర్పించారు. స్వాగతం పలికిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ ఛైర్ పర్సన్ కోరం కనకయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, పాయం వెంకటేశ్వర్లు, బాణోతు విజయబాబు, జారె ఆదినారాయణ, ఊకంటి గోపాలరావు, డాక్టర్ కోటా రాంబాబు, కొండూరు సుధాకర్, చావా శివరామకృష్ణ, దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, గోసు మధు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఆదేశించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ప్రజలు సహాయానికి ఫోన్ నెం. 9063211298, టోల్‌ఫ్రీ నెం.1077కు కాల్ చేయాలని ఫోన్ నెం.కు వాట్సాప్ కూడా చేయవచ్చని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో అధికశాతం పురాతన, శిథిల భవనాల గోడలు కూలే పరిస్థితులు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. చెరువులు, వాగుల్లోకి ప్రజలు వెళ్ళకుండా అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన సూచించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకల వద్ద మత్తడి పొంగిపొర్లే ప్రాంతాలను గుర్తించి 24 గంటలు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. జిల్లా అధికారులు తహశీల్దారులు, ఎంపిడిఓ, ఎంపివోలు బారీ వర్షాల నేపథ్యంలో హెడ్‌క్వార్టర్‌లో ఉండి సమన్వయంతో పనులు చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఆయన అన్నారు. పరిస్థితులు మెరుగుపడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టడానికి అనుమతించవద్దని ఆయన అన్నారు. కల్వర్టులు, రోడ్లపై ప్రవాహాలు వున్నచోట రహదారిని మూసివేయాలని, ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కీటక జనిత వ్యాధులు ప్రభలకుండా ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.

# పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలి

రఘునాథపాలెం, కెరటం న్యూస్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, పోటీ కార్మికులను పెట్టి సమ్మెను విచిన్నం చేసే చర్యలు మానుకోవాలని సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, కాంగ్రెస్ పార్టీల రఘునాథపాలెం మండల కమిటీల ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే కార్యాలయంలో పోటి కార్మికులను పెట్టాలంటూ డిపిఓ సమావేశం నిర్వహిస్తున్న విషయం తెలుసుకుని లోపలికి చొచ్చుకెళ్లేందుకు కార్మికులు, పార్టీ నాయకులు యత్నించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఆందోళన విషయం తెలుసుకున్న డిపిఓ మండల పరిషత్ కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి మాట్లాడుతూ 14 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని,కార్మికుల అడుగుతున్నవి గొంతెమ్మ కోర్కెలు కాదని,కనీస వేతనం 19 వేలు ఇవ్వాలని,ప్రమాద భీమా, పియఫ్,ఇయసై,పర్మినెంట్ తదితర 17 డిమాండ్ల పై రాష్ట్ర ప్రభుత్వానికి నెలన్నర క్రితమే తెలియజేసినప్పటికి,నేటి వరకు కనీస స్పందన లేదన్నారు.కరోనా లాంటి క్లిష్టమైన సందర్భం లో ప్రజల ప్రాణాలు కాపాడడం లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.ఇటువంటి కార్మికుల సమస్యలను




పరిష్కరించకపోగా,పోటీ కార్మికులను తీసుకువచ్చి సమ్మె విచ్ఛిన్నం చేసేందుకు తీవ్రంగా సమ్మె మొదటి రోజు నుండే అధికారులతో ప్రభుత్వం చేయిస్తుందని అన్నారు.తక్షణమే రాష్ట్ర జేఏసీ ని చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఆందోళన వద్దకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు రామాంజనేయులు, గాదే లక్ష్మీనారాయణ, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు శిరోమణి, ఝాన్సీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. రఘునాథపాలెం ఎస్సై మాచినేని రవి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్, షేక్ అబ్దుల్ బాషా పాల్గొన్నారు.



# సురక్షిత ప్రాంతాలకు తరలాలి

ఖమ్మం బ్యూరో, జూలై 20, కెరటం న్యూస్

భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తు న్నందున గోదావరి పరివాహక మండలాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బాధిత ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లి, తలదాచుకోవాలని కోరారు. ఇందుకోసం సీఎం కేసీఆర్ అన్ని ఏర్పాట్లు చేసి, అధికార యంత్రాంగాన్ని సర్వం సిద్ధం చేశారని , భయపడాల్సిన పని లేదని నామ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ, సురక్షితంగా ఉండాలన్నారు. గోదావరి నుండి 9 లక్షల 37 వేల 228 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపునకు సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారని చెప్పారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని ఎంపీ నామ పేర్కొన్నారు.గజీతగాళ్లను, మర బోట్లను,ఇతర సురక్షిత సామగ్రిని సిద్ధం చేశారని అన్నారు.భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో వరదల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరద ముంపు గ్రామాల ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఈ కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియ జేయవచ్చని తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రమాదస్తాయికి చేరుకుం టుందన్నారు. గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎవరూ భయబ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని,అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. గోదావరి నది ఉధృతిని గమనిస్తూ ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసు వారి సహాయం తీసుకోవాలని నామ నాగేశ్వరరావు సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



వనం నాగయ్య, కెరటం న్యూస్

మధిర నియోజకవర్గం ముదిగొండ, చింతకాని, బొనకల్ మండలాలకు చెందిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో మండల, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి నేరుగా లబ్ధిదారులకు అందజేశారు.

ముదిగొండ 16 చెక్కులు 5,91,000/- లక్షల రూపాయలు

చింతకాని 10 చెక్కులు 3,80,000/- లక్షల రూపాయలు

బోనకల్ 21 చెక్కులు 7,42,000/- లక్షల రూపాయలు

మొత్తం 47 చెక్కులు 17,13,000/- (17 లక్షల 13 వేలు రూపాయలు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కారణాల ద్వారా అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సందర్భంలో స్థానిక నాయకుల ద్వారా బిల్లులు అందజేసినప్పుడు వాటిని సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసిన సందర్భంలో కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు గొప్ప హృదయంతో చెక్కులను మంజూరు చేసి ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, మన కష్టాలలో ఆదుకున్న ఇంతటి గొప్ప ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వాన్ని లబ్ధిదారులందరూ ఆశీర్వదించి మరింత అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు %దీ=హ% పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్స్‌ను తొలగించడం అన్యాయం

- **జీ.వో.నెం: 1145 ప్రకారం అతిథి అద్యాపకులను కొనసాగించాలి**
- **ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్**



ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను తోలగించి వారి స్థానంలో మళ్ళీ నోటిఫికేషన్ ఇచ్చి కోత్తగా రిక్రూట్ చేయాలనే ఇంటర్ బోర్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ,యథావిధిగా పాతవారిని రెన్యూవల్ చేసి కోనసాగించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కమిటీ ప్రభుత్వాని డిమాండ్ చేస్తుంది. గెస్ట్ లెక్చరర్స్ ప్రభుత్వం పెట్టిన మెరిట్ ఆధారంగా, ఇంటర్వ్యూలు ద్వారా త్రిమెన్ సెలక్షన్ కమిటి ద్వారా ఎంపిక అయ్యి గత 15 ఎండ్లుగా పని చేస్తున్నారు. ప్రభుత్వం అనేక సంవత్సరాలు నుండి ఇంటర్ విద్యలో పోస్టులు బర్తీ చేయక పోయినా పర్మినెంట్ అధ్యాపకుల లాగనే పని చేస్తూ ప్రభుత్వ కళాశాలల కోసం పని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ మధ్యనే ప్రస్తుతం తాత్కాలికంగా పని చేస్తున్న వారిని తోలగించవద్దని జీ.వో.నెంబర్ 1145 ద్వారా ఆదేశాలు ఉన్న ఇంటర్ బోర్డు ఏకపక్షంగా ఈ నిర్ణయం చేయడం దుర్మార్గపు చర్య. తక్షణమే రాష్ట్రంలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు ను తిరిగి కోనసాగించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. కనీసం ఉద్యోగ భద్రత లేకపోయినా ఇన్ని సంవత్సరాలు ప్రభుత్వం వీరి సేవలను ఉపయోగించుకుంది. అందుకే తక్షణం విద్యార్థులు నష్టపోకుండా వారిని కోనసాగించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు సంగీత, సరళ, ఖమ్మం నగర నాయకులు వీరేందర్, తరుణ్, సుమలత, రాగిణి తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాట్‌ల వినియోగంపై

# విస్తృత ప్రచారం కల్పించాలి

- **కలెక్టర్ వీపీ.గౌతమ్**

ఖమ్మం, జులై 20-కెరటం న్యూస్:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన ఈవిఎం, వివిప్యాట్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేసుకున్న ఈవీఎం యంత్రాల్లో 10 శాతం యంత్రాలను, వివి ప్యాట్లను సిబ్బంది శిక్షణ, ఓటర్లలో అవగాహన కార్యక్రమాల కొంకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవడం మన జన్మ హక్కు అని, ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్ ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దాని పై ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కోసం అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు, పోలింగ్ కేంద్రం పరిధిలో ఈ వాహనాలు వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు. ఐడిఓసి, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధిలో సైతం అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలలో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు, ఈవీఎం, వివిప్యాట్ వినియోగించుకుని ఓటు ఎలా వేయాలని దానిపై విస్తృత ప్రచారం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ భవన్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధుల డెలిగేట్స్ మీటింగ్‌కు హాజరైన టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధుల డెలిగేట్స్ మీటింగ్ కు, ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావు టాకరే గారు. అధికార ప్రతినిధులకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. అధికార ప్రతినిధులందరికి, ఒక్కొక్క జిల్లా చొప్పున పత్రిక సమావేశాలు నిర్వహించటానికి, బాధ్యులుగా నియమించారు. మద్ది ని మహబూబాబాద్ జిల్లాకు బాధ్యునిగా నియమించారు. అనంతరం మాణిక్ రావు టాకరే ని, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి ని ఈ సందర్భంగా మద్ది సన్మానించారు. ఈ కార్యక్రమములో టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర మీడియా ఇంచార్జి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మీడియా కో ఆర్డినేటర్స్, అందరు రాష్ట్ర అధికార ప్రతినిధులు, తదితరులు హాజరైనారు.

# ప్రధాని మోదీ మౌనం వీడాలి




- మణిపూర్ హింసాకాండపై వాస్తవాలు ప్రజలకు చెప్పాలి
- లోక్ సభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం
- సభను వాయిదా వేసి, కేంద్రం తప్పించుకుంది
- కేంద్రాన్ని వదిలే ప్రసక్తేలేదు
- కేంద్రంపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు ధ్వజం

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

మణిపూర్‌లో దారుణాలు, హింసాకాండపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందని, ప్రధాని మోదీ వెంటనే మౌనం వీడి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. గురువారం లోక్ సభలో మణిపూర్ అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చిన ఎంపీ నామ ఈ అంశంపై చర్చించాలని పార్టీ ఎంపీలతో కలసి పట్టుబట్టారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, కొందరు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ప్రసారమాధ్య మాల్లో వైరల్ అయిన ఘటనపై నామ తీవ్రంగా స్పందించారు. ఇది అవమానవీయ ఘటన అన్నారు. ఇటువంటి ఘటనలు సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. కేంద్ర ప్రభుత్వ చాతగాని తనం వల్లనే మణిపూర్ రావణకాష్టంలా మండుతోందని, మృత్యుఘోష కొనసాగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయని, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయన్నారు. వేలాది మంది ఇళ్లను వదిలి, సహాయక శిభిరాల్లో తలదాచు కుంటున్నారని అన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ఇంకా మణిపూర్ విధ్వంసాలు జరుగుతూనే ఉన్నాయని, ఇప్పటి వరకు జరిగిన ఘర్షణల్లో వందలాది మంది చనిపోయినట్లు తెలుస్తోందన్నారు. ప్రాణ భయంతో వేలాది మంది తమ నివాసాలను వదలి సహాయక శిభిరాల్లో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోదీ నోరు మెదపడం లేదని, అక్కడ నరమేధం జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రధాని స్పందించి, ఆ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు, ఉ ద్రిక్తలు, తాజా ఘటనలపై పార్లమెంట్లో చర్చించాలని నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మహిళలపై జరిగిన అఘాయిత్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించిందని, కానీ నేరస్థులను శిక్షించే విషయంలో ఇప్పటి వరకు ఏం చర్యలు తీసుకున్నారో సభకు వివరించాల్సిన బాధ్యత ప్రధానిపైనే ఉందన్నారు.

### సభ వాయిదాపై నామ మండిపాటు

సభలో మణిపూర్ అంశాన్ని చర్చించాలని ముందే బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మాణం ఇచ్చినా చర్చించకుండా కేంద్ర ప్రభుత్వం సభను కావాలనే శుక్రవారానికి వాయిదా వేసి, తప్పించుకుందని నామ నాగేశ్వరరావు మండిపడ్డారు. ఎంపీలంతా నామ నాయకత్వంలో సభ ప్రారంభం కాగానే మధ్యాహ్నం మణిపూర్ అంశంపై సభను స్తంభింపజేశారు. మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబడుతూపెద్ద పెట్టున నినాదాలు చేశారు. అయితే స్పీకర్ వెంటనే సభను శు క్రవారానికి వాయిదా వేయడం కరెక్ట్ కాదన్నారు నామ. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.




## ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

- గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలి
- పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి చేయాలి
- సిపిఎం ఆధ్వర్యంలో వైరాలో ప్రదర్శన తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

వైరా, కెరటం న్యూస్

ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి అని గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలి అని లబ్ధిదారులను గ్రామ సభలు ద్వారా ఎంపిక చేయాలని కొండకూడెం, రెబ్బవరం, విప్పల మడక, అష్ణగుర్తి, గరికపాడు, ఖానాపురం గ్రామాల్లో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలు, మహిళలు వైరా లో ప్రదర్శన నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం కు ఐదు వేల గృహలక్ష్మి పథకంలో మంజూరు చేయడం వల్ల పేదలకు అందరికీ ఇండ్లు మంజూరు అయే అవకాశం లేదు అన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చేసి లబ్దిదారులకు ఇస్తామని చెప్పి ఆచరణలో సాధ్యం కాకపోవడం తో స్వంత స్థలాలు ఉన్న ప్రజలకు గృహలక్ష్మి ఇండ్లు మంజూరు పథకం తీసుకువచ్చింది అని ఇండ్లు స్థలాలు లేని నిరుపేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు, మండలంలో అనేక గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో గ్రామాల్లో మొండి గోడలు దర్శనం చేస్తు ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుంది అని నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్,బాజ్జోజ్ రమణ, బాణాల శ్రీనివాసరావు, ఓర్స్ సీతారాములు,తోట కృష్ణవేణి, దొంతబోయిన గట్టమ్మ, మజీద్ బి, రహెనా నూకల వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ సుబ్బారాజు వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

## టీఎన్జీవో మెడికల్ హెల్త్ ఫోరమ్ ఆధ్వర్యంలో

# డీఎంహెచ్ఓ మాలతికి వినతి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్లులు షేక్.అఫ్జల్ హసన్,అధ్యక్షతన మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు బుద్దా రామకృష్ణ, ఐ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పలు సమస్యలపై వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయంలో డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ బి.మాలతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.టీఎన్జీవో మెడికల్,హెల్త్ ఫోరం నూతన అధ్యక్ష,కార్యదర్శులు గా నియమకమయిన బుద్దా రామకృష్ణ, వెంకటేశ్వర్లుకు అసోసియేట్ అధ్యక్షులు వలి మరియు కార్యవర్గాన్నీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలతికి పరిచయం చేసినారు. ఈ సందర్భంగా ఆమె నూతన కార్య వర్గానికి అభినందనలు తెలిపారు. తొలుత టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ,సహచర ఉద్యోగులతో కలిసి కలెక్టరేట్ ఏఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరుణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ వైద్య ఆరోగ్య సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగుల ఫేస్ ఆధారిత హాజరు,ఉద్యోగుల అర్జీలు,డిప్యుటేషన్, పిహెచ్ సీలలో మౌలిక సదుపాయాల కల్పన తదితర సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ బి.మాలతి ని కోరారు.అనంతరం ఉద్యోగులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలతి స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు, అసోసియేట్ అధ్యక్షులు ఎండీ. వలీ, మహిళావిభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, మల్లీశ్వరి, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, టౌన్ బాద్యులు వై.శ్రీనివాసరావు, పురుషోత్తం రెడ్డి, భాస్కర్, దేవేందర్, సత్యనారాయణ మన్నన్ తదితరులు పాల్గొన్నారు.









## జై కాంగ్రెస్ నినాదంతో మారుమోగిన

# గుట్ట కింది గుంపు గ్రామం

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2లక్షల రైతు రుణమాఫీ: రాంమ్మూర్తి నాయక్

**కారేపల్లి నుండి కర్నాటి భాస్కర్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కారేపల్లి మండల పరిధిలోని గుట్ట కింది గుంపు గ్రామంలో గురువారం జరిగిన సమావేశంలో వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ గుట్ట కింది గుంపు గ్రామం నుండి ఉండం రాఘవులు, ధనసరి వీరస్వామి ,జర సార య్య, ఉండం ప్రవీణ్ ,పులసం ఎర్రయ్య, ఎదలపల్లి రాం బాబు, కుంజ అంజి, జార ప్రదీప్ ,జార ప్రశాంత్, ఉండం ప్రశాంత్, ఉండం నవీన్, ఉండం నాగేందర్, ఉండం తిరు మలేష్, ఉండం అశోక్, ఉండం రంజిత్, ఉండం రమణ, ఉండం సులోచన, ఉండం వెంకటమ్మ, పొదుగు అనిత, ఉండం హైమా, ఉండం నాగలక్ష్మి, ఉండం రుక్మిణి, జార అంజమ్మ, హైమావతి, పొదుగు వెంకట నరసమ్మ, ఉండం సుజాత, మూతి సుజాత కుండం పాపమ్మ, చేల అంజమ్మ, పొడుగు కోటమ్మ, ఉకే అంజమ్మ, పులసం కోటమ్మ మరియు తదితరులు 50 కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ గారు మాట్లాడుతూ గుట్ట కింది గుంపు గ్రామం నుండి 50 కుటుంబాలు కాం గ్రెస్ పార్టీలోకి చేరడం హర్షించదగ్గ విషయమని, వైరా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చోట్ల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం తో వైరా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని, 9 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభు త్వం ప్రజలకు చేసిన ద్రోహాన్ని ప్రజలు గ్రహించారని, ప్రజ లు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, ఇందిరమ్మ రా జ్యంతోనే ప్రజల సంక్షేమం మొదలవుతుందని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిం డర్, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటి నిర్మా ణం కోసం 5 లక్షల సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి, రెండు లక్ష ల ఉద్యోగాలు, రైతులకు కౌలు రైతులకు 15వేల రూపాయల పెట్టుబడి సాయం, వృద్ధులకు 4000 రూపాయల కనీస పెన్షన్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలలోకి రాబోతుందని. రైతులకు, యు వతకు, మహిళలకు శాపంగా మారిన ఈ బీఆర్ఎస్ ప్రభు త్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డంతోనే అసలు సిసలైన బంగారు తెలంగాణ రాజ్యం ఏర్ప డబోతుందని రాంమ్మూర్తి నాయక్ గారు ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్య క్షురాలు పగడాల మంజుల,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్,సురేందర్ మనియర్, డాక్టర్ శీను, ఓం ప్రకాష్ ,లకావత్ రాజేష్, హనుమ, ఇస్లావత్ రాజేష్, భానోత్ సైదులు మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్లను తొలగించడం అన్యాయం

- **జీవో 1145 ప్రకారం అందరిని కొనసాగించాలి**
- **నవీన్ మిట్టల్‌ను కళాశాల విద్య కమిషనర్‌గా తొలగించాలి: పీడీఎస్‌యూ**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

పిడిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది గెస్ట్ లెక్చరర్స్ గా పనిచేస్తున్నారు. వీరు త్రీ మెన్ కమిటీ ద్వారా నియమించబడ్డారు. వీరంతా నిబంధనల ప్రకారం పీజీలో మెరిట్ ఉండి, ఇంటర్వ్యూని ఎదుర్కొని, డెమో ఇచ్చి సెలెక్ట్ అయిన వారు.గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న లక్షలాదిమంది పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. కానీ నేటికీ వీరికి ఉద్యోగ భద్రత లేదు. ఉదయం నుండి సాయంత్రం వరకు రెగ్యులర్ లెక్చరర్ లాగానే పనిచేస్తున్న వీరికి అరాకొరగా జీతాలు ఇస్తున్నారు. పండగలు, హాలిడేస్ వస్తే ఆ మాత్రం జీతం కూడా రాకుండా నష్టపోతున్నారు. అయినా అనేక సమస్యలను ఎదుర్కొంటూ గెస్ట్ లెక్చరర్స్ గా తమ సేవలను అందిస్తున్నారు. ఇటీవలే ప్రభుత్వం జీవో 1145 విడుదల చేసి అందరిని కంటిన్యూ లేదా రెన్యువల్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. అయినా కళాశాల విద్యా కమిషనర్ ఏకపక్షంగా అందరినీ తొలగించి కేవలం పీజీలో మెరిట్ ప్రకారం తిరిగి గెస్ట్ లెక్చరర్ల నియామకాలను భర్తీ చేస్తామని ప్రకటించాడు. ఇది ఇప్పటికే పనిచేస్తున్న 1654 మంది గెస్ట్ లెక్చరర్ లకు తీవ్రమైన అన్యాయం చేయడమే. కేవలం పీజీ మెరిట్ తో నియామకాలు చేపడితే పిల్లలకు ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుందో నవీన్ మిట్టల్ గారే స్పష్టత ఇవ్వాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అసెంబ్లీలో ఇటీవలే గెస్ట్ లెక్చరర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామనీ, వారి వేతనాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. దీనిని అమలు చేయాలని, జీవో నెంబర్ 1145 ప్రకారం గెస్ట్ లెక్చరర్స్ అందర్నీ కొనసాగించాలని కోరుతున్నాము. గెస్ట్ లెక్చరర్ల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్న నవీన్ మిట్టల్ ను వెంటనే తన పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు:** గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలని రేపు, ఎల్లుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తున్నాయి. గెస్ట్ లెక్చరర్లు చేస్తున్న న్యాయమైన ఉద్యమానికి సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి నాయకులు సాగర్ శ్రావ్య ప్రభు అర్జున్ రవి పాల్గొన్నారు.

# భూదందాదారులం కాదు!

- **నిరుపేదల కొరకు పుట్టింది గ్రామీణ పేదల సంఘం**
- **అన్ని హక్కులు కలిగి ఉన్న వినోబా నవోదయ కాలనీ ప్రజలను అణిచి వేయడం సరైనది కాదు**
- **హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మంచినీళ్ళు, కరెంట్ ఇతర సదుపాయాలు కల్పించాలి**
- **గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామం వినోబా నవోదయ కాలనీ ప్రజలు సుమారు 62 ఎకరాల 7 గుంటల భూదాన భూములపై గత 8 సంవత్సరాలుగా పేదలు హక్కులు సాదించుకోని ఇండ్లు నిర్మించుకోని సర్వ హక్కులు కలిగి ఉన్నా నిరుపేదలకు హైకోర్టు తీర్పును అనుసరించి ఉత్తర్వుల ప్రకారం మంచినీళ్ళు , కరెంట్ మరియు ఇంటి నెంబర్ ఇతర సదుపాయాలు కల్పించాలని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్రి అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య కోరారు . భూదాన భూమిలో ఇండ్ల స్థలాల కొరకు పేదలు చేస్తున్న చట్టబద్ధమైన , న్యాయమైన పోరాటానికి హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చినప్పటికీ పోలీసు వారు భూదాన భూమిలో జోక్యం చేసుకోరాదని ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఖాతరు చేయకుండా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడటం హేయబద్ధం అన్నారు . కొంతమంది అధికార పార్టీ నాయకుల మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల తప్పుడు సమాచారానికి స్పందించి వారిపై అక్రమ కేసులను పెట్టదాని తీవ్రంగా ఖండించారు . వాసవినగర్ ప్లాట్లలో సైతం భూదాన్ భూముల్లో కొందరు గుడిసెలు వేశారని ప్రచారం చేస్తున్న రియాల్టర్స్ పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా జిల్లా కలెక్టర్ కు మరియు సంబందించిన ప్రభుత్వ అధికారులను విన్నవించుకున్నారు . ఇప్పటికైనా కోర్ట్ ఆర్డర్ కు విలువనిచ్చి వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో ఉన్న భూదాన్ భూములను సంబంధించిన కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి నిర్ధారించి ఇరు వర్గాల మధ్య సమస్యను పరిష్కరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ అక్తర్ ఉన్నిషా బేగం , బల్లి శ్రీనివాసరావు , గడ్డి వెంకటనరసమ్మ , పరిసినేని ఉమ తదితరులు పాల్గొన్నారు .

